

నివాళులర్పిస్తున్న మధుసూదనాచారి, జనార్దనమూర్తి

నిరాడంబరుడు పింగళి వెంకయ్య

చిక్కడపల్లి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): పింగళి వెంకయ్య నిరాడంబరుడు, నిస్వార్థత్యాగమూర్తి అని ఎమ్మెల్సీ ఎస్. మధుసూదనాచారి అన్నారు. త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో ఆదివారం ఎందరో మహానుభావులు కార్యక్రమంలో భారత జాతీయ జెండా త్రివర్ణపతాకం రూపకర్త పింగళి వెంకయ్య యాదిలో పేరిట సంస్మరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ తెలుగు జాతి కీర్తిని జాతీయస్థాయిలో నిలిపిన మహనీయుడు పింగళి వెంకయ్య అన్నారు. గాంధీజీ సూచనతో త్రివర్ణపతాకం రూపకల్పన చేసిన వెంకయ్య తెలుగువారు కావడం మనందరికి గర్వకారణమన్నారు. సినీ దర్శకులు లక్ష్మణరేఖ గోపాలకృష్ణ, నిర్మాత రామసత్యనారాయణ, కళాభిమాని పీఎస్ఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున్‌నగర్ పార్కు అభివృద్ధికి చర్యలు

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



వాచ్‌మన్ రూం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

నల్లకుంట, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని మల్లికార్జున్‌నగర్ పార్కులో సదుపాయాలు కల్పించి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. ఆదివారం పార్కులో రూ.4 లక్షలతో నిర్మించిన వాచ్‌మన్ రూంను కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లికార్జున్‌నగర్ వాసులతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ పార్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్, నాయకులు గెల్వయ్య, మిరియాల రవీందర్, శ్రీరాములు ముదిరాజ్, ఆఫ్రోజ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకుని

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



స్కాలర్‌షిప్ చెక్కు అందుకుంటున్న వార్ణిక

బర్కత్‌పుర, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఉన్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ప్రొఫెసర్ ఎం.ఆర్. వెంకట్రావ్ అన్నారు. ఆదివారం కాచిగూడ మున్నూరు కాపు భవన్‌లో ట్రస్ట్‌బోర్డు ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సీ, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేశారు. 600 మంది విద్యార్థులకు రూ. 12 లక్షల రూపాయల స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎ. సత్యనారాయణ, రిటైర్డ్ ఆర్మీ మేజర్ శివకిరణ్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అన్నపూర్ణ మాట్లాడుతూ ట్రస్ట్ బోర్డు ప్రతి సంవత్సరం ఈ అవార్డులను అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్డు ట్రస్టీలు పన్నాల విష్ణువర్ధన్, పిల్లి శ్రీనివాస్‌రావు, ఆకుల నగేష్, ఎలగందుల దేవేందర్, అమరం చంద్రశేఖర్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోరిక్షా డ్రైవర్స్ యూనియన్ నగర కార్యవర్గం ఎన్నిక

బర్కత్‌పుర, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఆటోరిక్షా డ్రైవర్స్ యూనియన్ నగర కార్యవర్గాన్ని ఆదివారం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం సమక్షంలో యూనియన్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఎస్. అశోక్, ప్రధాన కార్యదర్శిగా సీ.హెచ్. జంగయ్య, గౌరవ అధ్యక్షుడిగా కామతం యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎ. భిక్షపతి యాదవ్, ఉపాధ్యక్షులుగా ఎండీ. ఓమర్‌ఖాన్, కె. బాబు, ఎండీ. ఖాజా, ఎండీ. సలీం, ఎండీ. జాకీర్, శంకర్‌యాదవ్, ఎస్.శ్యామ్, ఉప ప్రధాన కార్యదర్శిగా జి. మల్లేష్‌గౌడ్, కోశాధికారిగా జి.ఇంద్రసేన ఎంపికయ్యారు. 12 మంది సహాయ కార్యదర్శులు, 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.



కలర్ బెల్ట్‌లు సాధించిన కరాటే విద్యార్థినీ, విద్యార్థులు

ఆత్మరక్షణకు కరాటే దోహదం

రాంనగర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరికి కరాటే ఆత్మరక్షణతో పాటు శారీరక దారుఢ్యానికి ఎంతో దోహదపడుతుందని సూపర్ పవర్ క్రైక్వాండో కరాటే అకాడమి ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి కమ్యూనిటీహాల్‌లో కరాటే కలర్ బెల్ట్‌ల పోటీలు జరిగాయి. ఈ పోటీలలో నగర నలుమూలల నుంచి 85 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలకు పర్యవేక్షకులుగా కరాటే మాస్టర్లు రాజ్‌కుమార్, నవీన్‌కుమార్, అరుణ్‌సింగ్, ఎండీ ఇఫ్రాన్‌లు వ్యవహరించారు. పోటీలలో విజేతలకు వివిధ రకాల బెల్ట్‌లు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యతోపాటు కరాటే శిక్షణ ఇప్పించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.



ప్రధాని మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతమ్‌రావు, కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్ - బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి



బీజేపీ నగర కార్యాలయంలో జరిగిన సభ్యత్వ నమోదు సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్‌ను శాలువతో సత్కరించారు. బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, నాయకులు కన్నె రమేష్‌యాదవ్, వినోద్‌యాదవ్, క్షీరసాగర్, అరవింద్, కృష్ణకుమార్ పాల్గొన్నారు. - బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి

బారికేడ్ రాడ్‌ను పునరుద్ధరించాలి



కాచిగూడ రైల్వేస్టేషన్ సమీపంలోని అండర్‌పాస్ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన ఐరన్ బారికేడ్ రాడ్ విరిగిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వెంటనే పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. - బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి

విదేశీ విద్య స్టైఫండ్ అర్హులందరికీ ఇవ్వాలి

● ఎంపీ ఆర్. కృష్ణయ్య



మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ ఆర్. కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

రాంనగర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): బీసీ కాలేజీ హాస్టళ్ల మెస్, ఇంటి అద్దె, కరెంట్ బిల్లులను చెల్లించాలని, విదేశీ విద్య స్టైఫండ్ అర్హులందరికీ ఇవ్వాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీల ఫీజుల బకాయిలు 5 వేల కోట్లు చెల్లించడంలో ప్రభుత్వం విస్మరిస్తుందని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆరోపించారు. 10 నెలలుగా బీసీ హాస్టల్స్ మెస్ బిల్లులు, సంవత్సరం నుంచి అద్దె భవనాల బిల్లులు, కరెంట్ బిల్లులు చెల్లించడం లేదన్నారు. మూడు సంవత్సరాల ఫీజు బకాయిలను చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఫీజుల ఒత్తిడి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఎంపీ ఆర్.కృష్ణయ్య నేతృత్వంలోని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ సంఘం నేతలు గొరిగె మల్లేష్, వేముల రామకృష్ణ, కోట్ల శ్రీనివాస్‌లు కలిసి వినతిపత్రం సమర్పించారు.

అనంతరం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆర్. కృష్ణయ్య విలేకరులతో మాట్లాడుతూ నిత్యావసరాల బిల్లులు 5 నెలలుగా చెల్లించడం లేదన్నారు. దీంతో హాస్టళ్లు మూసివేసే పరిస్థితి ఏర్పడుతుందని వాపోయారు. రాష్ట్రంలోని మొత్తం బీసీ కాలేజీ హాస్టళ్లు అద్దె భవనాల్లో ఉన్నాయని, సంవత్సరం నుంచి అద్దె భవనాలు చెల్లించడం లేదన్నారు. ఈ నేపథ్యంలో వెంటనే మెస్, అద్దె, కరెంట్ బిల్లులు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విదేశాలకు వెళ్లి ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులకు కోర్సుకు రూ. 20 లక్షల రూపాయల స్టైఫండ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని ఆర్. కృష్ణయ్య తెలిపారు.

గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

● ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి

అంబర్‌పేట, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): రాబోయే గణేశ్ వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకునే విధంగా చర్యలు తీసుకోవాలని గణేశ్ మండప నిర్వాహకులకు ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బి. బాలస్వామి సూచించారు. ఈస్ట్‌జోన్ 10 పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న గణేశ్ మండపాల నిర్వాహకులతో ఆదివారం అంబర్‌పేటలో సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గణేశ్ మండపాలు ఏర్పాటు చేసేవారు ఆయా పోలీస్‌స్టేషన్ల నుంచి అనుమతులు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మండపాల వద్ద ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

సమావేశంలో ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ జోగుల నర్సయ్య, కాచిగూడ ఏసీపీ రఘు, చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ ఏసీపీ జగన్, అంబర్‌పేట పీఎస్ సీఐ అశోక్‌తో పాటు పలు సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులకు సహకరించాలి

రాంనగర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ నియోజకవర్గంలో గణేశ్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరిగేలా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులందరూ కృషి చేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆలె భాస్కర్ సూచించారు. ఆదివారం సాయంత్రం బాకారంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపాల నిర్వాహకులు, పోలీసుల మధ్య ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వ్యవహరించాలిన సూచించారు.

హెబ్రోన్ చర్చిలో మరోసారి ఆధిపత్య పోరు

● ట్రస్ట్, సొసైటీ మధ్య వాదోపవాదాలు



పోలీస్ బందోబస్తు నడుమ ప్రార్థనలు జరుగుతున్న దృశ్యం

చిక్కడపల్లి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్ గోల్కొండ చౌరస్తాలో ఉన్న హెబ్రోన్ చర్చిలో చర్చి సొసైటీ, ట్రస్ట్ మధ్య ఆధిపత్య పోరుతో సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. ఆదివారం ఉదయం రెండు వర్గాల మధ్య వాదోపవాదాలు తీవ్రస్థాయిలో జరిగాయి. దీంతో పలువురు క్రైస్తవ సోదరులు, భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చర్చికి వచ్చి ప్రార్థనలు చేసుకుందామంటే సొసైటీ, ట్రస్ట్ మధ్య చర్చి నిర్వహణకై ఆధిపత్యపోరు దాదాపు పదేళ్లుగా కొనసాగడంతో చర్చికి రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని అంటున్నారు. చర్చిలో ప్రార్థనలు చేసుకుందామని ట్రస్ట్ సభ్యులు ఆదివారం చర్చికి రాగా సొసైటీ వారు అడ్డుకున్నారు. ట్రస్ట్ సభ్యులు గేట్‌ను తోసి లోపలికి పోవాలని చూడగా దానికి తాళం వేసి ఉంది. ఈ లోపు చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్ పర్యవేక్షణలో ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, చిక్కడపల్లి అడ్మిన్‌ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు వచ్చి సమస్య పెద్దది కాకుండా చూశారు. ప్రపంచ వ్యాప్తంగా పదివేల శాఖలున్న ఈ చర్చికి ఆస్తులు ఉన్నాయని వాటిపై ఆధిపత్యానికే ఈ పోరు అంతా జరుగుతుందని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చర్చి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని పలువురు కోరుతున్నారు.

భార్యతో గొడవపడి భర్త అదృశ్యం

సైదాబాద్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): కుటుంబ నిర్వహణ ఖర్చులు అడిగితే భార్యతో గొడవపడి భర్త కనిపించకుండా పోయిన సంఘటన మాదన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చావునీ నాదర్‌అలీ బేగ్‌లో నివాసముండే మహ్మద్ అక్బర్(34) కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. భార్య సారాబేగం ఇంటి నిర్వహణ, పిల్లల స్కూల్ ఫీజు, కరెంట్ బిల్లులు కట్టేందుకు భర్తను డబ్బులు అడిగింది. దీంతో భార్యతో గొడవపడి ఆగస్టు 1న ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగిరాలేదు. అతడి కోసం వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో భార్య ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మమతానగర్‌లో మహిళ..

కొత్తపేట: నాగోల్ పీఎస్ పరిధి మమతానగర్‌లో ఓ మహిళ విధులకు వెళ్లి ఇంటికి తిరిగి రాక అదృశ్యమైంది. మమతానగర్‌లో ఉండే గోగీకర్ మల్లీశ్వరి(26) ప్రైవేటు ఉద్యోగి. ఈనెల 24న ఉదయం 9.30 గంటలకు ఆమె విధులకు వెళ్లింది. రాత్రి ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో సోదరుడు గోగీకర్ సాయినాథ్ ఆమెకు ఫోన్ చేస్తే, ఫోన్ స్విచ్ఛాఫ్‌గా ఉన్నట్లు గుర్తించాడు. అదే రోజు రాత్రి 10 గంటలకు ఆమె సూర్యాపేటకు చెందిన సాయి అనే వ్యక్తిని పెళ్లి చేసుకుంటున్నానని బావ రాజేష్‌కు ఫోన్‌లో మెసేజీ పంపించింది. దీంతో ఆమె సోదరుడు సాయినాథ్ ఆదివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మధు

30న ఇందిరాపార్కు వద్ద పీడీఎస్‌యూ ధర్నా

రాంనగర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఈ నెల 30న ఇందిరాపార్కు వద్ద విద్యార్థుల మహా ధర్నా నిర్వహించనున్నట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు వి.మధు, ప్రధాన కార్యదర్శి కె.నాగరాజు తెలిపారు. ఆదివారం విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, విద్యార్థులకు సదుపాయలు కల్పించాలన్నారు. పీడీఎస్‌యూ నాయకులు ప్రవీణ్, నవీన్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టిపెల్లి రామచంద్రుకు ఓయూ డాక్టరేట్



తార్నాక, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలానికి చెందిన మట్టిపెల్లి రామచంద్రు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. గణిత శాస్త్ర విభాగంలో ప్రొ. చెన్న కృష్ణారెడ్డి పర్యవేక్షణలో 'హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ అనాలసిస్ ఆఫ్ ఎం.ఎచ్.డి నాన్ - న్యూటోనియన్ నానో ఫ్లూయిడ్స్ ఫ్లో విత్ గైరోటాక్టిక్ మైక్రో ఆర్గానిసమ్స్ ఇన్ ఎ పోరస్ మీడియం ఓవర్ డిఫరెంట్ జామెట్రీస్' అనే అంశంపై పరిశోధనలు పూర్తి చేసినందుకుగాను డాక్టరేట్ పట్టాను అందుకున్నానని ఆదివారం ఆయన తెలిపారు. రామచంద్రు ప్రస్తుతం మహాత్మాగాంధీ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డా. బోనకుర్తి సోమేశ్వర్



తార్నాక, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డా. బోనకుర్తి సోమేశ్వర్ ఎన్నియ్యారు. ఈ మేరకు ఆదివారం ఓయూ ఆర్ట్స్ కాలేజీలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. డా. బోనకుర్తి సోమేశ్వర్ అధ్యక్షుడిగా ఎన్నిక కాగా, గౌరవ అధ్యక్షులుగా డా.గోవింద్ కందుల, డా.నర్సయ్య, కోశాధికారిగా డా.విష్ణు భూపతి, ఉపాధ్యక్షులుగా డా.వరలక్ష్మి, డా.శివశంకర్, డా.సత్యనారాయణరెడ్డి, డా.పరశురాం, డా.ప్రసన్న, డా.రవీందర్ ఎన్నికయ్యారు.

ఏకీకృత పెన్షన్ అమలు నిర్ణయం అభినందనీయం

● బీజేవైఎం సికింద్రాబాద్ మహాకాళి జిల్లా అధ్యక్షుడు శివాజీ

రాంనగర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏకీకృత పెన్షన్‌ను వచ్చే యేడాది ఏప్రిల్ నుంచి అమలులోకి తీసుకువస్తామని కేంద్రం ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమని, దీని వల్ల లక్షలాది మందికి ప్రయోజనం చేకూరుస్తుందని బీజేవైఎం సికింద్రాబాద్ మహాకాళి జిల్లా అధ్యక్షుడు మద్దూరి శివాజీ అన్నారు. ఆదివారం రాంనగర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతోపాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కొత్త పథకం వల్ల ఉద్యోగులకు చివరి 12 నెలల మూలవేతనం సగటులో పెన్షన్‌గా 50 శాతం పొందే వెసులుబాటు కల్పించారని అన్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల 23 లక్షల మంది కేంద్ర ఉద్యోగులకు లబ్ధి చేకూరుతుందన్నారు.

మహాభాగవతం 'ఆరవ స్కందం సింగనామాత్యుడి రచనే'



మురళీధరరావును సన్మానిస్తున్న వంశీ రామరాజు

చిక్కడపల్లి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): బమ్మెర పోతనామాత్యుడు తెలుగువారికి చాలా ఇష్టమైన మహాభాగవతం రచించారని ప్రచారంలో ఉందని కానీ ఆరవ స్కందంను రచించిన వారు ఏర్చూరి సింగనామాత్య కవి అని కొందరికే తెలుసునని ప్రముఖ విద్యావేత్త, పరిశోధకుడు డా. ఏర్చూరి మురళీధరరావు అన్నారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి త్యాగరాయగానసభలో నెల నెలా తెలుగు వెన్నెలలో భాగంగా సాహిత్య ప్రసంగాల కార్యక్రమం జరిగింది. డా. మురళీధరరావు మహాకవి ఏర్చూరి సింగనామాత్యుడు గురించి ప్రసంగం చేశారు. సింగనామాత్యుడు జన్మస్థలం వరంగల్ జిల్లాలోని ఏర్చూరు అని ప్రకాశం జిల్లాలోని ఏర్చూరు అని భిన్న అభిప్రాయాలున్నాయన్నారు. సంస్కృత మహాభారతంను తెలుగులో ఆరవ స్కంధంలో అనుసరిస్తూ తనదైన స్వతంత్రత పోతన వలెనే పాటించారని తెలిపారు. ప్రముఖ రచయిత్రి గంటి భానుమతి నేను నా రచనలు అంశంపై మాట్లాడుతూ తొలి రోజుల్లో మహాకవి శ్రీశ్రీ కవిత్వం ప్రభావంతో అభ్యుదయ భావ కవిత్వం రాశానని తెలిపారు. తర్వాత ఉత్తర భారతదేశంలో సౌదీ అరేబియా దేశంలో నివాసం ఉండడంవల్ల అక్కడి వారి ఆచారవ్యవహారాలు సంస్కృతిల ప్రభావంతో తన కథలు, నవలలు విభిన్నంగా ఉంటాయన్నారు. మహిళలు శాస్త్రసాంకేతిక రంగాల్లో రాణించకపోవడానికి కారణం వివరిస్తూ భవబంధాలు కథ రాశానని అదేవిధంగా చారిత్రక నేపథ్యంలో వేయ్యేళ్ల ప్రస్థానం నవల రాశానని రెండింటికి ప్రశంసలు అందుకున్నానని వివరించారు. వంశీ రామరాజు స్వాగతం పలికిన వేదికపై గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి, శ్రీపేరి సభను నిర్వహించారు.



భోలక్‌పూర్ దేవునితోట నుంచి ర్యాలీ నిర్వహించిన హిందూ సంరక్షణ సమితి నాయకులు

హిందూవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

ముషీరాబాద్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): బంగ్లాదేశ్‌లో హిందూవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఇతిహాస్ సంకల్పన సమితి నాయకుడు శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం హిందూ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో బంగ్లాదేశ్‌లో హిందూవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా భోలక్‌పూర్‌లోని దేవుని తోట నుంచి హుస్సేన్‌సాగర్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందూవులపై దాడులు చేపడంతోపాటు బాలికలు, మహిళలపై అత్యాచారం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే దాడుల నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హిందూ సంరక్షణ సమితి నాయకులు ఆంజనేయులు, నాగేందర్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు బిజ్జి కనకేష్ కుమార్, ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రమేష్ రాం, నాయకులు వనజ కుమార్, వెంకటేష్, జగదీష్‌బాబు, శివ, రాజు, నర్సింగ్, శ్రీను, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దీన్‌దయాళనగర్ అధ్యక్షుడిగా నరేష్



నరేష్

ముషీరాబాద్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): దీన్‌దయాళనగర్ అధ్యక్షుడిగా ఎస్. నరేష్ ఎన్నికయ్యారు. ఆదివారం బస్తీలో జరిగిన ఎన్నికల్లో నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ దీన్‌దయాళనగర్ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎ.శ్రావణ్, ప్రధాన కార్యదర్శిగా ఎం. శ్రావణ్, కార్యదర్శిగా రాము, కోశాధికారులుగా శ్రీనివాస్, ధీరజ్‌కుమార్‌లు నియమితులైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ నాయకులు బీఆర్ఎస్ యువజన కమిటీ నాయకుడు ముఠా జైసింహను కలిసి ఆయనను సన్మానించారు. బస్తీ సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ కృషి చేయాలని ముఠా జైసింహ అన్నారు. కార్యక్రమంలో అడిక్‌మెట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గోపి తదితరులు పాల్గొన్నారు.



బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ జ్యోతిరెడ్డి

అనాథాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం

ముషీరాబాద్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): నవభారత, వనితా లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ముషీరాబాద్‌లోని రెయిన్‌బో హోం అనాథాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు డాక్టర్ జ్యోతిరెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొగ్రెసీవ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షురాలు హిప్నో పద్మాకమలాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. చదువుతోపాటు ప్రతిరోజు వ్యాయామం చేయాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు కృష్ణవేణి, రెయిన్‌బో హోం ఇన్‌చార్జి సదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎంసీ గడ్చిరోలి ఇన్‌చార్జిగా ఎస్తేర్‌రాణి



ఎస్తేర్‌రాణి

చిక్కడపల్లి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా ఆలిండియా మహిళా కాంగ్రెస్ ఇన్‌చార్జిగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డా. ఎస్తేర్‌రాణి నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్తేర్‌రాణి మాట్లాడుతూ మహారాష్ట్రలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని వివరించారు.



ఐకాన్ అవార్డు గ్రహీతలతో అతిథులు

ఘనంగా అంతర్జాతీయ జానపద దినోత్సవం

చిక్కడపల్లి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): జనంలో పుట్టింది జానపదం, అటువంటి జానపదం తెలంగాణలో కళాకారులు అధికంగా ఉన్నారని తెలంగాణ కళల వేదిక వ్యవస్థాపకులు పేరాల శేఖర్‌రావు అన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, తెలంగాణ కళల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం త్యాగరాయగానసభలో అంతర్జాతీయ జానపద దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం ఐకాన్ అవార్డు గ్రహీతలు వర్ల సురేష్, నల్లతీగ శ్రీనివాసాచార్యులు, మహేశ్వరరావు, వీణాప్రకాష్‌సింగ్, సరికొండ రమాదేవి, శోభారాణి, మంజుల, అంజయ్య, వెంకటేశ్వర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎస్. మధుసూదనాచారి, రాధాకుసుమ, వేణుగోపాలశర్మ, మురళీమోహన్‌రాజు, శ్రీధర్‌రెడ్డి, చంద్రకిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను నియమించాలి

చిక్కడపల్లి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన మున్నూరుకాపు కార్పొరేషన్‌కు చైర్మన్, డైరెక్టర్లను నియమించాలని తెలంగాణ మున్నూరు కాపు యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆరె దశరథం కోరారు. ఆదివారం ఆయన చిక్కడపల్లిలో నిర్వహించిన సంఘం సమావేశంలో మాట్లాడుతూ సుమారు 60 లక్షల జనాభా ఉన్న మున్నూరు కాపుల సంక్షేమం, అభివృద్ధి దృష్ట్యా కార్పొరేషన్‌కు రూ.1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల పదవుల కేటాయింపులో తమ సంఘం సభ్యులను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శులు మహేందర్, రాజేష్‌కుమార్, నిఖిల్, అభిషేక్, అశోక్, జంగిల్ నిఖిల్, రాజకుమార్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.